


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 11 మే 2025 11 పేజీలు


## విసబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం
- టౌన్ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

టౌన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విసబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సూచించారు.కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం శనివారం నాడు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో టౌన్ డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రార్ధనా మందిరాలు, షాపింగ్ కాంప్లెక్సు, మార్కెట్ ప్రాంతాల వంటి రద్దీ ప్రదేశాల్లో విసబుల్ పోలీ సింగ్ కార్యక్రమాలు పెంచాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్స్‌తో పాటు పలుచోట్ల వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వేలిముద్రలు సేకరించాలని తెలిపారు. ఈ తనిఖీ ల్లో స్థానిక పోలీసులతో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌ల సిబ్బంది కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తని ఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్‌లను వినియోగించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే బస్టాండ్లు, ప్రార్ధనా మందిరాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును క్రమంగా పర్యవేక్షించాలని సూచించారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ ఎలిమెంట్స్, మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ ద్వారా అనుమానిత వ్యక్తులు (మిగతా 2లో)

## రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

- లారీల సరఫరా జాప్యంతో ధాన్యం తడిస్తే కాంట్రాక్టర్లదే బాధ్యత
- కోనరావుపేట మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలు తనిఖీ
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట**

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట, గోవింద రావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి, ధాన్యం (మిగతా 2లో)



## పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుంచి పరీక్ష
- ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండాలి, విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- పాలిసెట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఈ నెల 13 వ తేదీన పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణ పై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల (మిగతా 2లో)



## తీరు మార్చుకోకుంటే ఉపేక్షించం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

- నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ హెచ్చరిక
- బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసు నమోదు
- 23 మందిని మోసం చేసిన కేసులో నకిలీ ఏజెంట్ అరెస్ట్, రిమాండ్.

2లో



## అకాల వర్షం రైతుల పాలిట శాపం

- చెరువులను తలపించిన కొనుగోలు కేంద్రాలు
- పాతగూడూరు కొనుగోలు కేంద్రంలో నీట మునిగిన ధాన్యం

**సూర్య ఎండపల్లి**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు, కోతకు వచ్చిన సమయంలో ప్రకృతి రైతులపై కన్నెర్ర చేసింది. పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో ధాన్యం కోనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం ముద్దైంది. కనీసం పెట్టుబడి పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంటనీరు పెడుతున్నారు. ఇప్పటికే చీడపురుగులు కారణంగా అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండించిన ధాన్యం ఆకాల వర్షంతో నష్టాన్ని చేకూర్చిందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న నేలకు ఒరిగింది. మండలంలోని పాత గూడూరు గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం నీట మునిగి చెరువును తలపించింది. మండ లంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో సైతం ఇదే పరిస్థితి కనిపించింది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వడ్లు తడిసి వరదకు ధాన్యంలో మట్టి కలిసి ముద్ద అయ్యాయని రైతులు వాపోయారు. అనుకోకుండా వచ్చిన వర్షాల(మిగతా 2లో)





# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

**- ఏడు కేంద్రాలు, 2136 మంది విద్యార్థులు.**

జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు పరీక్ష



రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రం లో సీ సీ కెమెరా తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, సెస్, ఆర్.టీ.సి, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోకుంటే ఉపేక్షించం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విదేశాలలో పని ఇప్పిస్తామని చెబుతూ అమాయకులను మోసం చేస్తున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకుంటే శిక్ష తప్పదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 23 మందిని మోసం చేసి 80 లక్షల వరకు డబ్బులు దండుకున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్ సయ్యద్ అశ్వక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్పీ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా భీమ్గల్ కు చెందిన సయ్యద్ అశ్వక్ అనే గల్ఫ్ ఏజెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 23 మందిని అజర్ బైజాన్ దేశంలో ఉపాధి కల్పిస్తానని మోసానికి పాల్పడ్డట్టు ఎస్పీ తెలిపారు. నిందితుడు అమాయకులను మభ్యపెట్టి, మంచి వేతనంతో కూడిన కంపెనీ వీసా ఉందని నమ్మబల్కుతూ, 80 లక్షల రూపాయల వరకు మోసానికి పాల్పడ్డారన్నారు. బాధితులను విసిట్ వీసాపై అజార్ బైజాన్ దేశం పంపించాడని తంగళ్ళపల్లి మండలం, మండపల్లి గ్రామానికి చెందిన పంజా వేణు, తండ్రి మల్లయ్య అనే వ్యక్తి ఫిర్యాదు తో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తన ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారి నుంచి



వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లం ఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల వివరాలు తెలియ జేయడానికి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 నంబరును లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించవచ్చని సూచించారు.

# సిరిసిల్ల పద్మశాలీలకు చెక్ పెడుతున్న జాతీయ పార్టీలు

**- పార్టీ పదవుల్లో పద్మశాలిలకు మొండి చేయి - బలమైన సామాజిక వర్గాన్ని బలహీనం చేసే కుట్ర**

**- మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా ప్రయత్నాలు**

**- పట్టణ పద్మశాలీలు చైతన్యం కాకుంటే రాజకీయ భవిష్యత్తు శూన్యమే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేతన్నలకు ఖిల్లాగా, కార్మిక క్షేత్రంగా వెలుగొందుతున్న సిరిసిల్ల పట్టణంలో మెజారిటీ సామాజిక వర్గంగా ఉన్న పద్మశాలీ సామాజిక వర్గాన్ని జాతీయ పార్టీలు చిన్న చూపు చేస్తున్నాయా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. గత కొంతకాలంగా పద్మశాలి సామాజిక వర్గ నాయకులను కీలక పదవులకు దూరం చేస్తూ వారి రాజకీయ భవితవ్యాన్ని పార్టీలు అడ్డుకుంటున్నాయి. ఒకవైపు సిరిసిల్ల నేతన్నలకు తాము అండగా ఉంటామని రాజకీయ పార్టీలు వాగ్దానాలు గుప్పిస్తూనే, మరోవైపు పట్టణ పద్మశాలీల రాజకీయ భవిష్యత్తుకు సమాధులు కడుతున్నాయనే వాదన బలపడుతుంది. జాతీయ పార్టీలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పార్టీ సంస్థాగత పదవుల్లో పద్మశాలీలను విస్మరించడం విస్మయం కలిగిస్తోంది. ఎన్నికల్లో పద్మశాలి ఓట్లతో గెలుపొందే నాయకులు, రాజకీయ పార్టీలు సంస్థగత పదవుల్లో మాత్రం పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమవుతున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఇటీవల కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షున్నిగా పద్మశాలి సామాజిక వర్గాన్ని కాదని మరోకరికి పార్టీ పదవి అప్పగించడంతో బిజెపి పార్టీతో పాటు పద్మశాలిలలో సైతం నిరసన వ్యక్తం అవుతోంది. మెజారిటీ సామాజిక వర్గం ఉన్న చోట కూడా తమకు పదవులు రాకుంటే ఎలా అంటూ ఆ పార్టీ కార్యకర్తలు,నాయకులు మదన







పడుతున్నారు. మరోవైపు త్వరలోనే సంస్థాగత పదవులను ప్రకటించబోతున్న కాంగ్రెస్ పార్టీలో సైతం ఇంతవరకు పద్మశాలి సమాజానికి చెందిన వ్యక్తి పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతుండగా, ఈసారైనా సిరిసిల్ల పట్టణ అధ్యక్ష పదవిని పద్మశాలి నేత కు అప్పగించాలనే డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి వినపడుతోంది. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటి, జెండా ఎగురవేయాలంటే పద్మశాలి సమాజం అండదండలు ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలో 80 శాతంగా ఉన్న పద్మశాలి నాయకులకు సముచిత స్థానం కల్పించి వారి నేతృత్వంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తేనే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చనేది పార్టీ క్యాడర్ మాట.అయితే గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు గమనిస్తే ఈసారి కూడా పద్మశాలీలకు పదవిది దక్కేది అనుమానంగానే కనిపిస్తోంది. ఆర్థిక వనరులు ఖర్చు పెట్టగలిగే సాకుతో పద్మశాలీలను పార్టీ పదవులకు దూరంగా పెడుతున్నారని,డబ్బులు ఉన్నవారు వచ్చి పదవులను ఎగరేసుకుపోతున్నారని కింది స్థాయి క్యాడర్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా పద్మశాలీల నుండి లాక్కొని మరో సామాజిక వర్గానికి కట్టబెట్టాలని కుట్రలు జరుగుతున్నట్లు పట్టణంలో చర్చ సాగుతోంది. ఇతర సామాజిక వర్గాల్లో ఉన్న రాజకీయ చైతన్యం పద్మశాలీలలో కనబడకపోవడం కూడా ఈ పరిణామాలకు కారణమని తెలుస్తోంది. ఇటీవల తంగళ్ళపల్లి లో జరిగిన బ్లాక్ లెవెల్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కూడా పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పద్మశాలీలు ముందుకు రావడం లేదని వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుంది. ఆర్థికంగా అన్ని హంగులు ఉన్న నాయకులు కూడా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనకపోవడంతో బలమైన సామాజిక వర్గం నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడుతోంది. ఇప్పటికైనా సిరిసిల్ల పద్మశాలి నాయకులు, కుల పెద్దలు కళ్ళు తెరిచి చైతన్యం కాకుంటే భవిష్యత్తులో పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయ సమాధి తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

లేదా వస్తువుల గురించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు సూచించాలని కోరారు. ముఖ్యమైన, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, సోషల్ మీడియాపై నిరం తర నిఘా ఉంచడం అవసరమని పోలీస్ కమి షనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ (వన్ టౌన్), సృజన్ రెడ్డి (టూ టౌన్), జాన్ రెడ్డి (త్రీ టౌన్) , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

**- రైతులు ఆందోళన చెందవద్దు**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిం చాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియ జేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ ఏపిఎం రాకేష్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతుల పాలిట శాపం

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా రైతులు నష్టపోయారనీ, తడి సిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లో ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

**- నత్త నడకన సాగుతున్న కొనుగోళ్లు**

మండల వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై ఐకెపి, సహకార సంఘం నిర్వాహకులు గన్ని సంచుల కొరత, వాహనాల కొరత ఉందని చెప్పడం గమనార్హం.

# జవానులకు మద్దతుగా కదం తొక్కిన క్రీడాకారులు

**సూర్య, హుజురాబాద్**

పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడులు చేస్తూ మన దేశాన్ని కాపాడుతున్న జవానులకు మద్దతుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో హాకీ క్రీడాకారులు భారీ ర్యాలీ జరిపారు. హాకీ క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి మానవహారంగా నిలబడి జవానులకు మద్దతుగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, తిరుపతి, భూసారపు శంకర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీధర్, తాళ్లపల్లి రమేష్, హరి ప్రసాద్, పిఈటి రవి కుమార్, సాయి కృష్ణ, విక్రమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 11 మే 2025



# జోరుగా మినరల్ వాటర్ దందా

**- టీడీఎస్, పిహెచ్ వాల్యూ, మినరల్ కంటెంట్ ప్రమాణాలు పాటించని వైనం**
**- వేసవి ఎండ తాపానికి జోరుగా సాగుతున్న నీళ్ల దందా - పరిసరాల పరిశుభ్రత గాలికి**
**- ఏళ్ల తరబడి వాడుతున్న క్యాన్లు - నాచు పాకురుతో నీటి నిల్వ ట్యాంకులు**

**సూర్య ముస్తాబాద్**

ఇంటింటికీ వచ్చి క్యాన్లలో నీళ్లను విక్రయించే వారి దందా మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది. మినరల్ వాటర్ ప్రజలకు అలవాటు చేయడంతో నీళ్ల వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన మినరల్ వాటర్ ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. వాటర్‌లో కొద్దిగా తీయగా వచ్చేలా కెమికల్ వాడుతున్నారన్న ఆరోపనలున్నాయి. క్యాన్లలో కచ్చితమైన శుద్ధీకరించిన నీళు





_న్నాయా? అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఐఎస్ఐ మార్క్ కనిపిస్తున్నా అసలుదో, నకిలీదో గుర్తించడం ప్రజలకు కష్టంగా మారింది. మండలంలో ఉన్న వార్డులు, గ్రామాల్లో పదుల సంఖ్యలో వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వీటి ద్వారా రోజు వారీగా లక్షల లీటర్ల నీళ్లను బాటిళ్లలో నింపి సరఫరా చేస్తున్నారు. ఐఎస్ఐ ప్రమాణాలు పాటించకుండానే వ్యాపారాన్ని జోరుగా సాగిస్తునారని ప్రజల అరపోనలున్నాయి. తుప్పు పట్టిన యంత్రాలు.. ఏళ్ల తరబడి వాడుతున్న క్యాన్లు.. నాచు, పాకురుతో నీటి నిల్వ ట్యాంకులు, పరిసరాల్లో పాటించని పరిశుభ్రత.. ఇలా మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా ఆరోగ్యం కోసం మినరల్ వాటర్ కొనుక్కుంటున్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. మండలంలో జరుగుతున్న మినరల్ దందాపై అధికారుల పర్యవేక్షణ కరువైందన్న విమర్శలున్నాయి. మినరల్ పేరిట వాటర్‌ను ప్రజలకు సరఫరా చేస్తున్నా ప్లాంట్లకి అస్సలు అనుమతులు ఉన్నాయా?!లేదా?!. సంబంధిత శాఖల అధికారులు ప్లాంట్ల నిర్వాహకుల ఆగడాలను అరికట్టాల్సి ఉన్నప్పటికీ ఏనాడూ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ వ్యాపారంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

**- లారీల సరఫరా ఆలస్యం వలన ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత**
**- ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య చందుర్తి**

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండలం మూడపల్లి, మర్రిగడ్డ, మల్యాల, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

**- రైతులు ఆందోళన చెందవద్దు**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎంలు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

## సోషల్ మీడియాలో రెచ్చకొట్టే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిపై కేసు

**- ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్**

**సూర్య. ఇల్లంతకుంట.**

సోషల్ మీడియాలో రెచ్చగొట్టేవిధంగా పోస్టులు చేసిన మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శనివారం ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. స్వామి గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా, శాంతి భద్రతల సమస్య సృష్టించే విధంగా చేసిన వ్యక్తిపై మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, స్వామి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనపర్చుకొన్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు చేసిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాలల ఆరాధ్య దైవం పివి రావు జయంతి వేడుకలు

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీ య పివి రావు జయంతిని తెలంగాణ మాల మహానాడు ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త అరేటి బాలరాజ్, జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్వీర్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి, నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మండల అధ్యక్షుడు లక్కం బాబు, నాయకులు దోసల మధు, దోసల శంకర్, నాందేడ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ వేణు జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**


బోయినపల్లి మండల సీనియర్ రిపోర్టర్ నల్లగొండ వేణు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. రిపోర్టర్లకు తమ వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. వేణు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది...

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**

మండలం గుండన్నపల్లిలో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారి శంకుస్థాపన చేశారు. అలాగే స్తంభం పల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆద్వర్యం లో నిర్మించబోయే సుగ్రీవ ఆలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ





కొట్టి సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంద వ్యక్తి కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం 50000 చెక్కులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి వాడకు సిసి రహదారి నిర్మాణమే లక్ష్యంగా మండలంలో అనేక గ్రామాల్లో మూడు కోట్ల 10 లక్షలతో సిసి రహదారులు మంజూరు చేశామని అలాగే కొండపోచమ్మ ఆలయనికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని మాడల్ స్కూలుకు గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా పోయలేదని బోయిన్పల్లి కోదురుపాక వెళ్లే డబుల్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 25 లక్షల తోటి సీసీ రోడ్డు రహదారి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. సి ఆర్ ఆర్ గ్రాంట్ SC,ST సబ్ ప్లాన్ ద్వారా బోయిని పల్లి మండలానికి ఒక కోటి 60 లక్షలు మంజూరు శేషామని ఈ నిధులతో మండలంలోని 23 గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు అక్కడ ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ నాయకులు సంబలక్ష్మి రాజం. ఏనుగుల కనకయ్య మమ్మద్ కొప్పుల నగేష్.రాజేష్. ప్రవీణ్ గోపాల్, సువిన్. కైలాసం మెరుపుల మహేష్, మధు లక్ష్మణ్, నాగుల వంశీ రాజు, స్వామి, అజయ్,రమేష్, వెంకటేష్. మైపాల్ రెడ్డి. పిట్టల రమేష్. నల్లమోహన్, రఫీ ఖాన్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మామిడి మార్కెట్లో శ్రమ దోపిడీ

## - ఏఐటీయూసీ నేత వెన్న మహేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల మామిడి మార్కెట్ జాతీయ స్థాయిలో పేరుంది. ప్రతి ఏటా కోట్లలో మామిడి వ్యాపారం జరుగుతోంది. జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాలతో పాటు తెలుగురాష్ట్రాలు, ఇతర రాష్ట్రాల్లో పండించిన మామిడి పంట జగిత్యాల మార్కెట్లోకి తీసుకువచ్చి రైతులు విక్రయిస్తారు. అయితే ఈ మార్కెట్లో సిండికెట్ మూలంగా ధర అనుకున్న స్థాయిలో రావడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు. ఇక్కడి మామిడి తోటలను గుత్తకు తీసుకున్న గుత్తేద్దారులు మామిడి కాయలను ఇతర రాష్ట్రల నుండి కార్మికులతో తెంపిస్తుంటారు. అలాగే మ్యాంగొ మార్కెట్లోకీ వాహనాల్లో తీసుకువచ్చిన మామిడి కాయలను అన్ లోడ్ చేయడం, కాయలను వివిధ రకాలుగా వేరు చేయడం, తూకం వేయడం, పెట్టెల్లో భద్ర పర్చడం, మళ్ళీ లారీల్లో లోడ్ చేయడం వంటి



పనులను లోకల్ లేబర్స్ పాటు ఇతర ప్రాంతాల కార్మికులతో గుత్తే దారులు చేయిస్తుంటారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, జారండ్, మహారాష్ట్రల నుండి వచ్చిన వలస కార్మికులను మామిడి గుత్త దారులు తమ తోటలో మామిడి కాయలు తెంపుకున్నాక డబ్బులు ఇవ్వట్లేదని ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్ పేర్కొన్నారు. శనివారం వెన్న మహేష్‌ను వలస కార్మికులు కలిసి ఈ విషయం గూర్చి విన్నవించగా స్పందించిన ఆయన మ్యాంగో మార్కెటును సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. గుత్తే దారులతో మాట్లాడినట్లు తెలిపారు. వేసవి కాలంలో శ్రమ కోర్చి కుటుంబాల పోషణ కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి తోటలోని మామిడి కాయలు తెంపి కష్టపడ్డప్పటికి మాకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కూలీలు ఆవేదన పడుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారని, అలాగే డబ్బులు ఇవ్వకుండా శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని చాలా పిర్యాదులు వచ్చాయని మహేష్ తెలిపారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్నా గుత్తేద్దారులు వెంటనే కూలీల డబ్బులు చెల్లించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు మార్కెట్ ను సందర్శించి కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, అలాగే పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుత్తే దారులు, మామిడి రైతులను చట్ట పరమైన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలనీ వెన్న మహేష్ డిమాండ్ చేశారు.

# భారత్ సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**సూర్య పెగడపల్లి**

ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారత్ సైన్యానికి సంఘీభావం తెలుపుతూ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమాయక భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన సైనిక చర్యకు ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల




భారత కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉంటామని అన్నారు. తీవ్రవాదులను పోషించుకుంటూ దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్‌కి బుద్ధి చెప్పే విధానంగా సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన సైనిక చర్యను హర్షిస్తున్నామని అన్నారు. భారత దేశం వైపు కన్నెత్తి చూడటానికే పాకిస్థాన్‌కి వెన్నులో వణుకు పుట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వీరమరణం పొందిన భారత సైనికుడు మురళి నాయక్, యుద్ధ వీరులకు నివాళు లర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి కడారి తిరుపతి, చెట్ల కిషన్, అమెరి శెట్టి లక్ష్మీనారాయణ, పురుషోత్తం అనిల్ గౌడ్ అజ్మీర అంజి నాయక్, ప్రవీణ్ కుమార్, ఐలేని వంశీధర్ రావు, కొత్త శ్రీనివాస్, కొండం మధుసూదన్ రెడ్డి ముదిగంటి పవన్ రెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి మూల రామ్ రెడ్డి, బొడ్డు రమేష్, తడగొండ కుమార్, లక్ష్మణ్ కృష్ణ, మాడిశెట్టి లక్ష్మీనారాయణ సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సర్వైకల్ క్యాన్సర్ ముక్త భారత్ కొరకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల ఐఎంఏ హాల్‌లో ఐఎంఏ జగిత్యాల శాఖ జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్‌లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్‌ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్



సి. పద్మిని కుమార్ మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ జి శ్రీలత మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో ఈరోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 52 మంది బాలికలు మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మ రాథోడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని జిల్లా రవాణా శాఖ అధికారి బద్రునాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బద్రునాయక్ శనివారం ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి పుష్పగుచ్చాన్నీ అందజేశారు.



## ఎస్సారెస్పీ కెనాల్‌లో మానవహస్తిపంజరం లభ్యం

**సూర్య మేడిపల్లి**

మండలంలోని వల్లంపల్లి గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ లో మానవ ఆస్తిపంజరం అగుపించింది. ఈ హస్తిపంజరంపై పసుపుపచ్చ పొడుగు గీతల చొక్కా మెడలో రుద్రాక్ష మాల కలిగి



ఉంది. ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలుపాలని మేడిపల్లి ఎస్సై మిట్టపల్లి సుప్రియ, కోరుట్ల సీఐ సురేష్ బాబులు కోరారు.

## ఆర్మీ క్షేమం కోసం ఆలయంలో కాంగ్రెస్ పార్టీ పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భారత సైనికుల క్షేమం కోసం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్‌లు మాట్లాడుతూ ఉగ్రవాదంను పెంచి పోషిస్తుందని, అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుంటున్న దయాది దేశమైన పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని భూ స్థాపితం చేయాలని దేవున్ని, భారత సైనికులు ఆయురారోగ్యాలతో, ప్రత్యర్థిని ఎదుర్కోవడానికి కావలసిన మనో ధైర్యాన్ని కల్పించి విజయం సాధించాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, వేగ్యారపు శ్రీహరి, గోపిడి ధనంజయ రెడ్డి, జవ్వాజి చౌదరి, బజాజ్ మహేష్, మోయినోద్దీన్, తీగల రాజరెడ్డి, ఆకుల పెద్ద గంగ రెడ్డి, శ్రీరాముల రవి, ప్రేమ్ కుమార్, సంజయ్, కూన అశోక్, తలారి మోహన్, నరేష్ రెడ్డి, రూత్విక్, రమేశ్, రిశ్వంత్, సిద్ధు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ క్యాషియర్ మక్సూద్ జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ క్యాషియర్ మక్సూద్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మక్సూద్ పుట్టినరోజు సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, సహాయ కార్యదర్శి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎం.డి సమియోద్దీన్, కార్యవర్గ సభ్యులు, మహమ్మద్ అఫ్రోజ్, పానిగంటి మహేందర్, కుర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి రాణించాలి

- విస్తృత అవకాశాలు ఉన్న ఖనిజ అన్వేషణకు సంసిద్ధంగా ఉండండి
- సంప్రదాయేతర ఇంధన వనరులోనూ సింగరేణి సత్తా చాటాలి
- సింగరేణి భవిష్యత్తు విస్తరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు రంగంలో అగ్రస్థానంలో ఉన్న సింగరేణి రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో ప్రవేశించి తన సత్తాను చాటాలని, 136 సంవత్సరాల మైనింగ్ అనుభవాన్ని ఉపయోగించుకొని సంస్థ భవిష్యత్తుకు సుస్థిర ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి భవిష్యత్తు విస్తరణ ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. గ్రాఫైట్, లిథియం, కాపర్ తదితర ఖనిజాలకు రానున్న



రోజుల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో వాటి అన్వేషణకై ఉన్న అవకాశాలన్నింటినీ అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. ఇందుకోసం ఇప్పటికే కన్సల్టెంట్ ఏజెన్సీలను నియమించుకొని ముందుకు వెళుతుండటంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో అనుభవజ్ఞులైన అధికారుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్నందున సింగరేణి ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న అవకాశాల అన్వేషణకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అలాగే రాజస్థాన్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందం మేరకు విద్యుత్, సోలార్ ప్లాంట్ ఏర్పాట్లపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సి&ఎండి నేనావత్ బలరాం నాయక్, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ సంఘీభావ ర్యాలీ

- పాకిస్తాన్ మిస్సైల్స్‌ని గాలిలోనే పేల్చేసిన భారత సైన్యం
- భారత సార్వభౌమత్వం మీద దాడి చేసేవారికి భూమ్మీద నూకలు చెల్లినట్లే
- సీనియర్ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు

**సూర్య-గోదావరిఖని**

పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి బుద్ధి చెప్పడం జరిగిందని, పాకిస్తాన్ ఉగ్ర దాడులపై క్షమాపణలు చెప్పాల్సింది పోయి భారత్‌లోని జనావాసాలపై దాడులు చేస్తుంటే వాటిని మన సైన్యం ధీటుగా తిప్పి కొట్టిందని ప్రముఖ న్యాయవాది, రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టణంలో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాదాన్ని అణిచేందకు పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రావు మాట్లాడుతూ పాకిస్తాన్ మిస్సైల్స్ ని గాలిలోనే పేల్చేసిన భారత సైనికులకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తం ఒక్కటై పాకిస్తాన్ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక



సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునాతన ఆయుధ పరికరాలను భారత సైన్యానికి సమకూర్చడంతో భారత దేశం సురక్షితంగా ఉందని వివరించారు. పాక్ పాలకులు, ఉగ్రవాదులు ఎవరైనా సరే భారతదేశ సార్వభౌమత్వంపై దాడి చేయాలనే చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. భారత దేశ సరిహద్దులను రక్షించడానికి, పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి, ఉగ్రవాదాన్ని ధీటుగా ఎదుర్కోవడానికి, భారత పౌరులని రక్షించడానికి.. భారత సైన్యానికి మరింత బలం, శక్తి సిద్ధించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారత దేశ సైనికులకు మద్దతుగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ నిలబడిందని చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసే వారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని అమరేందర్ రావు హెచ్చరించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ సభ్యులు భారీ జెండాతో ప్రదర్శన నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావుతో పాటు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చి రెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతి రెడ్డి, చింతల రాజి రెడ్డి, చందుపట్ల మల్లారెడ్డి, మారుపాక రాజేంద్ర కుమార్, బంక రామస్వామి, కొమురవెల్లి సుధాకర్, బండారి ఓదెలు, ప్రముఖ న్యాయవాది భాగవతుల శాంతన్ కుమార్, బయ్యగోని శ్రీనివాస్, నలుమాసు సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, చింతకింది కృష్ణ, తూముల సంతోష్ రావు, పసుల రాము, నరేడ్ల సదయ్య, రుద్రబట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నేపథ్యంలో కాంటాలు వేగవంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా, అకాల వర్షాల ను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలని నిర్వాహకు లకు, హమాలి కార్మికులకు సూచించారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని త్వరి తగతిన మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాల్లో వర్షం కురిస్తే తార్పాలెం కవర్లను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఉపసర్పంచ్ ముష్కె రవి, నాయ కులు సునీల్ రావు,చీర్లంచ రవీందర్, కూస సతీష్, ముస్కు సతీష్ తదితరులున్నారు.

## అంతర్జాతీయ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీలంకలో ఈ నెల 16 వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగబోయే 2వ సౌత్ ఏషియన్ సెస్టో బాల్ ఛాంపియ న్షిప్ పాల్గొనే భారత జట్టులో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆరుగురు తెలంగాణ క్రీడాకారులను శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోనీ శ్రీ ప్రతిభ హైస్కూల్‌లో పలువురు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్యాల ఎస్సై నరేష్, సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు పాల్గొని క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.భారత్ పురుషుల జట్టులో తెలంగాణ నుండి ఎడపెల్లి అనిల్, వేద వ్యాస్, డి. అక్షయ్ కుమార్ ఉండ గా మహిళల జట్టులో రాచల్, హరిణి, హరిణి మూర్తి ఉన్నారు. అలాగే తెలంగాణ నుంచి టెక్నికల్ అఫీషియల్‌గా కే సత్యనారాయణ కూడా శ్రీలం కకు వెళ్ళనున్నారు. తెలంగాణ సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్, చెక్కపల్లి సర్పంచ్ ఉన్నారు.

## మండల్ టాపర్ సాహిత్యకు ఘనంగా సన్మానం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉండగా ఎలిగేడు హైస్కూల్‌లో పదవ తరగతిలో మండల్ టాపర్‌గా నిలిచిన కోడూరి సాహిత్య ను శనివారం ఎలిగేడు గ్రామపంచాయతీ పూర్వ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామపంచాయతీ పూర్వ సర్పంచ్ మండిగ రాజ నర్సు,పూర్వవార్డు సభ్యులు మామిడాల రమేష్,కవ్వంపల్లి నారాయణ, బుర్ర రాజు,తాటి పెల్లి సతీష్ బాబు,రామచంద్రం,తల్లిదండ్రులు కోడూరి ఓం ప్రకాష్-సంధ్యారాణిలు పాల్గొన్నారు.

## ఇనుప సామగ్రి దొంగిలించిన ఇద్దరు అరెస్ట్

**సూర్య- సుల్తానాబాద్**

మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నంబలాద్రి స్వామి దేవాలయంలో ఇనుప సామాగ్రి దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో చోరీకి పాల్పదీన జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన.కుర్ర రవి (25), పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ లను అధునాతన టెక్నాలజీని సహాయంతో 24 గంటలలోనే దొంగలను పట్టుకొని 15 కిలోల ఇనుప సామగ్రి గంగాళం, నాగే పడిగేలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చోరీ చేసిన ఇనుప సామగ్రిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారని, ఇద్దరిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రవణ్ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి పాటు పడాలి

- రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్
- విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేత

**సూర్య- సుల్తానాబాద్**



విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శనివారం పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల కుటుంబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. సినీ నటులు సంపూర్ణేష్ బాబు, బలగం రాజయ్య గార్ల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణకారుల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించాలని, విద్యార్థులను పై చదువుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, సంఘం నాయకులు శ్రీరామోజు రాజు, కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, కందుకూరి పూర్ణాచారి, పొలాస సత్యనారాయణ, కాసర్ల రాజమౌళి,కందుకూరి ఈశ్వరాచారి, చిరుమోజు వీరాచారి, పోలాస ప్రదీప్ కుమార్, వేణు, బెజ్జంకి రవి, చందు, మహేందర్, శ్రవణ్, సదానందం,రాజేందర్, వెంకటస్వామి, కట్ట సత్యం, రవీందర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంచార్జీ ఎంపివోగా జనగామ శరత్ బాబు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మడల ఇంచార్జి మండల పంచాయతీ అధికారిగా మండలంలోని నిట్టూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి జనగామ శరత్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ హాజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంలో సెలవుపై వెళ్లగా శరత్ బాబుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పంచాయతీ రాజ్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారని, అట్టి ఆదేశాలతో జూన్ 30 వరకు బాధ్యతలు నిర్వహిస్థారని ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ తెలిపారు.

# నిరుపేదల ఆశాజ్యోతి జువ్వాడి రత్నాకర్ రావు

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు

## -ఘనంగా జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి కార్యక్రమం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

నిరుపేదలకోసం నిరంతరం ఆరాటపడి,బడుగు బలహీన వర్గాలకు ఆప్తుడిగా తన పేరును బలంగా వారి హృదయాల్లో నిలిచిపోయేలా ఎన్నో చేపట్టిన వ్యక్తి జువ్వాడి రత్నాకర్ రావు అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగారావు అన్నారు.శనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



జువ్వాడి శేఖర్ రావుల విచ్చేసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్ రావు అని కొనియాడారు. రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తామన్నారు రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం తాము నిరంతరం పాటుపడుతున్నామని నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు జువ్వాడి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## యుద్ధంలో భారత్ గెలవాలని కోదండ రామాలయంలో బిఆర్ఎస్ నాయకుల పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయంలో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్ గెలవాలని భారత సైన్యానికి భగవంతుడు శక్తిని ప్రసాదించాలని జిల్లా బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీత కన్నీరు రావణ సంహారం చేసింది ద్రౌపతి కన్నీరు కురుక్షేత్ర యుద్ధం అయింది ఒక సామాన్య భారతీయ మహిళ కన్నీరు ఆపరేషన్ సింధూర్ అని అన్నారు. ఇలాంటి సందర్భాలలో కులమతాలకు పార్టీలకు అతీతంగా ఉండి భారతదేశం ఐక్యతను చాటాలని అన్నారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ కి నివాళులు అర్పించారు.అనంతరం టీటీడీ నుండి మంజూరైన 10 లక్షల రూపాయల ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం, సీనియర్ అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్, అది రెడ్డి, ప్రతాప్, వేణు, హరీష్, ప్రశాంత్ రావు, గాజుల శ్రీనివాస్, అనురాధ, శిరీష, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కమిటీ సభ్యులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధుల మంజూరు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తాండ్రియాల గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణనికి నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తాండ్రియాల పాఠశాలలో ఓ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పాల్గొన్న సందర్భంలో విద్యార్థులు అదనపు తరగతి గదుల



నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరాగా స్పందించిన ప్రభుత్వ విప్ స్పెషన్ డెవలప్మెంట్ ఫండ్స్ నుండి రూ:15 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా ఆయనకు మాజీ సర్పంచు గడిల గంగా ప్రసాద్, ఉరుమల్ల చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ప్లీడర్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని కొండాపూర్ కు చెందిన ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నుü కుమారస్వామి,ఇటీవల కరీంనగర్ కోర్టు లో ప్రభుత్వ ప్లీడర్ గా నూతనంగా నియమి తులైన జనగామ నరేష్ ను కరీంనగర్ లోని వారీ కార్యాలయంలో



మర్యాద పూర్వకం గా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బీడీ పరిశ్రమ యజమానులకు సమ్మె నోటీస్ అందవేత

**సూర్య -కోరుట్ల**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరిం చాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయ వంత చేయాలని ఏఐటీయూసీ



తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. శనివారం సి.ప్రభాకర్ భవన్లో మాట్లాడుతూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తూ స్వతంత్రం పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలకు నిరసనగా భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫ్రేడరేషన్లు అసోసియేషన్లు మేరకు ఈ నెల 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో బీడీ కార్మికులు పాల్గొంటారని బీడీ పరిశ్రమ యజమానులకు సమ్మె నోటీసు నిజాంబాద్ లోని యజమానుల ప్రతినిధులకు అందజేయడం జరిగిందని వివరించారు. ప్రధానంగా కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని వ్యవసాయ రైతు సంఘాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్, నేతలు ఎండి ముఖం, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

**సూర్య- కోరుట్ల**

ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలనిబిఆర్ ఎస్ కోరుట్ల పట్టణ నాయకులు భూ పెల్లి నగేష్ కోరారు. శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకాలకు చేయుతనిచ్చే పథకాలను గతంలో మాదిరి



గానే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం లబ్ధిదారులను కుదించడానికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే అమలు చేయమని కొర్రీలు పెడుతుందని ఆరోపించారు.50శాతం లబ్ధిదారులకు పాన్ కార్డులు లేవని . గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు అన్నారు . ప్రభుత్వం నిరుద్యోగులకు చేయుత అందించేందుకు గతంలో మాదిరిగానే రాజీవ్ యువ వికాసం అమలు చేయాలని కోరారు.

## మృత్తుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం లక్ష్మి అల్లూరి శారద పోతరాజు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి



శంకర్ మృత్తుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు బోడ గోవర్ధన్ మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు రాయమల్లు శివ రాకేష్ అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు

## జగిత్యాల అర్బన్ ఎంఈఓ గా చంద్రకళ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండల నూతన విద్యాధికారిణిగా చంద్రకళ నియమితుల య్యారు. ఇప్పటి వరకు పనిచేసిన భూమయ్య గత నెల 30 న పదవీ విరమణ చేయ డంతో ఖాళీ అయినా నేపథ్యంలో చంద్రకళ ను నియ మించా రు.శనివారం ఎంఈఓ చంద్రకళ



ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.పి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు ఉన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం ఖననం

**సూర్య మెట్‌పల్లి**

గత రెండు రోజుల క్రితం పట్టణం లోని సాయిరాం నగర్ కాలని రోడ్డు పై గుర్తు తెలియని వృద్ధుని మృత దేహం లభ్యం కావడంతో ఎస్సై కిరణ్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పట్టణం



లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి మార్చురీ లో భద్రపరచగా మృతదేహం కోసం ఎవరు రాకపోవడంతో ఎస్సై కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్ ల ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది శనివారం ఆ మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై యం.ఎ బేగ్, మున్సిపల్ జవాన్ ముజీబ్, మున్సిపల్ సిబ్బంది సాయిలు, గోపి, మునుగురు సాయన్న ఉన్నారు.

## మాజీ మంత్రి జువ్వాడి సేవలు మరువలేనివి

### - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాధాయ శాఖ మాజీ మంత్రి, జగిత్యాల జిల్లా బుగ్గారం మాజీ శాసనసభ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.



శనివారం రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పద్మ నాయక సంక్షేమ సంఘం నెలకొల్పిన జువ్వాడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి, సంక్షేమం కోసం రత్నాకర్ రావు పరితపించేవారన్నారు.పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పాటు పడడమే కాకుండా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎత్తిపోతల పథకాలను పెట్టి రైతుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో యువకులు నడుచుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు. ఈకార్యక్రమంలో ముప్పాల రాంచందర్ రావు,అయిలేని సాగర్ రావు, మాదాడి సుధాకర్ రావు, బోయినిపెల్లి ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సప్తమ బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు శనివారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ,



నిత్య అభిషేకములు, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హరే రామ - హరే కృష్ణ నామ సంకీర్తన జగిత్యాల గణేష భక్త మండలి సభ్యులచే ప్రారంభమైనది. అనంతరం హనుమాన్ భజన మండలి -జగిత్యాల, అల్లీపూర్, చల్గల్. పూరేల్లి రాజన్న, బండారి ముత్త య్య, పడాల శంకర్ స్వామి ఆధ్వర్యంలో భజన, ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్. డాక్టర్వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, చిలకముక్కు విష్ణు, అధ్యక్షులు పాల్తెపు శంకర్, ధనుంజయ్, విద్యా సాగర్, తవుటు రాంచంద్రం, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్రవీణ్, సింహాద్రి, మహేష్ మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, భారతి పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ గొడవ సుఖాంతం

## - టీ కప్పులో తుఫానులా ముగిసిన వివాదం - అందరూ కలిసి ఆలయాభివృద్ధికి అంకితం

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులపై గత 25 రోజులుగా కొనసాగుతున్న వివాదాలకు ఎట్టకేలకు తెర పడింది. నిర్మాణ కమిటీ సభ్యులతో సహా సాధారణ భక్తులందరితో కలిసి ఆలయ అభివృద్ధి కోసమే పనిచేస్తామని వివాదాలు తల ఎత్తకుండా చూసుకుంటామని నిర్వహణ కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.

**- వివాదానికి నేపథ్యం**

సీనియర్ గురుస్వామి ఇమ్మడి భాస్కర్ విషపండుగ రోజు ఆలయంలో జరిగిన చిన్న సంఘటనను ఉదహరిస్తూ తనకు తానే ఆలయ అధ్యక్షునిగా ప్రకటించుకున్న సిరిమల్ల జయేందర్‌కు అలా ప్రకటించుకునే హక్కు లేదని నిర్మాణ దాతల ద్వారానే ఎన్నిక కావాలని తెలిపారు.తనతో పాటు కొందరు ఆలయ నిర్మాణ దాతలకు గౌరవం ఇవ్వడంలేదని పలు సందర్భాల్లో ఆలయంలో కించపరుస్తూ అవమానిస్తున్నారని ఆరోపిస్తూ ఏప్రిల్ 14న ప్రజలకు విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. దీనిపై కొందరు అయ్యప్ప మాలదారులు భాస్కర్ గురుస్వామికి వ్యతిరేకంగా స్పందించారు.అంతేకాకుండా తన ఇంటి ముందు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సంచరించారని ఆరోపిస్తూ భాస్కర్ గురుస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయన ఆరోపణలను సమర్థిస్తూ తమ సామాజిక వర్గాన్ని కించపరుస్తున్నారని



ఆరోపణలతో వైశ్య సంఘాల నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు.భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా శాంతియుత వాతావరణంలో చర్చించుకుని వివాదానికి ముగింపు పలకాలనీ పోలీసుల సూచన మేరకు గత నెల 21 రోజున ఆలయంలో సమావేశం అయ్యారు.ఓవైపు కొందరు నిర్మాణ దాతలు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరోవైపు ప్రస్తుత కమిటీ సభ్యులు కూర్చుని మధ్యవర్తుల నడుమ చర్చలు కొనసాగించారు. చర్చలలో అనవసర విషయాలు ప్రస్తావనకు రావడంతో వాదోపవాదాలు పెరిగిపోయి అసలు వివాదం ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదు.తిరిగి మే 11న సమావేశం కావడానికి నిర్ణయించుకున్నారు.

**- సందులో సడే మియా**

ఈ వివాదం ఇలా కొనసాగుతూ ప్రజల్లో అయ్యప్ప భక్తుల్లో ప్రతినిత్యం చర్చాంశనీయంగా మారగా మరోవైపు ఆలయంలో 15 కోట్ల రూపాయల నిధులు గోల్మాల్ అయ్యాయని కమిటీ సభ్యులు ఆలయ సొమ్మును తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని ఆరోపిస్తూ కొందరు భక్తుల పేరున ఆకాశరామన్న లేఖ జమ్మికుంటలో ప్రత్యక్షమై సంచలనం సృష్టించింది.ఈ లేఖపై కమిటీ సభ్యులు, జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**- ముగింపు**

అనవసరంగా ఉత్పన్నమైన వివాదంతో అపర శబరిమలగా భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న అయ్యప్ప ఆలయ భక్తుల మనోభావాలు దెబ్బ తినడమే కాకుండా ఆలయ వివాదంలో వ్యక్తిగత వైశ్యామ్యాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.ఈ నేపథ్యంలో వివాదానికి త్వరగా తెర దించాలన్న భక్తుల కోరిక మేరకు కొద్దిరోజులుగా అయ్యప్ప ఆలయ బాధ్యులు అందరూ కూర్చొని చర్చలు జరిపారు. ఆలయ వివాదంలో అవాంఛనీయ శక్తులు దూరుతున్నందున ఇమ్మడి భాస్కర్ గురు స్వామి తాను పెట్టిన కేసును విత్ డ్రా చేసుకున్నట్లుగా ప్రకటించారు.ప్రస్తుతం ఉన్న కమిటీతో పాటు అందరం కలిసి ఆలయ అభివృద్ధికి పని చేస్తామని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆలయంలో ఎలాంటి అవినీతి జరగలేదని ఆలయానికి వచ్చిన ప్రతి పైసాకు లెక్క ఉన్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు.సమావేశంలో సిరిమల్ల జయేందర్, ప్రసాద్, మామిడాల మనోహర్, ఇమ్మడి భాస్కర్,బొంగోని సదానందం,మధు గురుస్వామి,పుల్లూరి ప్రభాకర్ రావు,వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీధర్, మురళి శ్రీనివాస్ అశోక్ కృష్ణ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా ముగిసిన ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ సారథ్యంలో కరీంనగర్ జిల్లాలో విద్యార్థులకు అనేక కార్యక్రమాలను రూపొందించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని ఈ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉత్తమంగా ఉండాలని జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.ఎస్ జనార్దనా రావు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లా విద్యాశాఖ, అల్ఫోర్స్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అగ్రగాములుగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇతరులపై పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం, సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి




చి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభపరిణామని ముఖ్యంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు, వారి చేపడుతున్న పలు కార్యక్రమాలకు ఆకర్షితులై అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగినదని మరియు నేటి వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. 8వ తరగతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వరుసగా డి రాణా,వి.అర్జున్,బి రాజేష్, 9వ తరగతి విభాగంలో ఆర్.శివ సాయి, టి. తేజేశ్వర్, వి.సిరిచందన్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వేణు, ఒలంపియాడ్ సమన్వయకర్త అశోక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛ హరించడం హేయమైన చర్య

**సూర్య, హుజురాబాద్**



పత్రిక స్వేచ్ఛను హరించడం సరైంది కాదని, సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి హేయమైన చర్య అని ఆరోపిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం మూల స్తంభం లాంటిదని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, చిరుకమారి సత్యరాజ్, శ్రీనివాస్, చందు, రమేష్, శ్రీధర్, రాజలింగం, ఎం.కిరణ్, సాగర్, అజీమ్, సాయిలు, ఫహీం, రాజు, రజనీకాంత్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, కరీంనగర్**

రాష్ట్ర మహిళాభివృద్ధి, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాదులోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా సాంకేతిక శిక్షణ కేంద్రంలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.స రస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన బాలికలు, ఇతర కారణాలతో నిరాశ్రయులైన వారు, చిల్డ్రన్ హోమ్, మహిళా సంస్థల్లో పెరిగిన బాలి కలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలతో పాటు దివ్యాంగ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివిధ కోర్సుల్లో ఉన్న 240 సీట్లలో వీరందరికీ 70% సీట్లు రిజర్వ్ చేస్తారని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 20 చివరి తేదీ అయినప్పటికీ దరఖాస్తులను హైదరాబాద్ పంపించాల్సి ఉన్నందున ఈ నెల 16 లోగా కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం రెండవ అంతస్తులోని బాలల పరిరక్షణ విభాగం (ఐసిపిఎస్) కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9490881098 నెంబర్లలో గాని, నేరుగా కార్యాలయంలో గాని సంప్రదించాలని కోరారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం

**సూర్య, కరీంనగర్ టౌన్**



శ్రీ బాల భక్తాంజనేయ స్వామి దేవాలయం విద్యానగర్‌లో విజయవంతంగా హనుమాన్ స్వాములకు అన్న ప్రసాద వితరణ ఆర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలో మే ఒకటి నుండి కొనసాగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమం మే 22 పెద్ద హనుమాన్ జయంతి వరకు కొనసాగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి తన కూతురు డాక్టర్ నేహా రెడ్డి, దాతలు, బాల భక్తాంజనేయ స్వామి దేవాలయ అర్చకులు, కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతంగా జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీ రామోజీ శ్రీధర్ స్వామి,ప్రవీణ్ స్వామి,అన్నం శ్రీనివాస్ స్వామి, కొమురయ్య స్వామి,వెంగళ శ్రీనివాస్,వడ్డమల్ల సతీష్,కుమార్ స్వామి,గుంట రవి స్వామి,అరుణ్ కుమార్ స్వామి,రమేష్ స్వామి,అక్షయ్ కుమార్ స్వామి, సంద అశోక్, జాతర కొండ శ్రీనివాస్, భూమ్ రావు, గుర్రం వెంకటరెడ్డి, 150 మంది హనుమాన్ స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలిని అక్కున చేర్చుకున్న "స్పందన" వృద్ధాశ్రమం

**సూర్య, రామడుగు**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో బండి యాదమ్మ అనే అనాథ వృద్ధురాలు ఉండడంతో పోలీసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే రామడుగు మండలం వెలిచాల గ్రామంలో స్పందన వృద్ధాశ్రమం నిర్వాకుడు మంచి కట్ల శ్రీనివాస్ అనాథ వృద్ధురాలు వద్దకు వెళ్లి ఆమెను స్పందన వృద్ధాశ్రమంకు తరలించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ ఇన్చార్జి ఏఎస్ఐ సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ రతన్, కవిత వృద్ధురాలను చేరదీసి ఆశ్రమానికి పంపించడంలో పోలీసుల పాత్ర మరువలేనిది.

## దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, కరీంనగర్ / గంగాధర**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునందుకొని దేశ రక్షణ నిధికి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఒక నెల వేతనాన్ని అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యంగా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు విరాళం అందజేసినట్లు తెలిపారు.చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

## టీ.జీ.ఆర్.జెసి ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డిఆర్ఓ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలల్లో ఏర్పాటుచేసిన కేంద్రాల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాల (TGRJC) ప్రవేశ పరీక్ష జరిగింది. వివేకానంద విద్యానికేతన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ప్రవేశ పరీక్ష పై తీసుకున్న చర్యల గురించి విద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలలు ఉండగా 360 సీట్లు ఉన్నాయి. 8,400 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారు. డిఆర్ఓ వెంట అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ సంధ్య ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన చిక్కట్ల శంకరయ్య(50) ఆర్నకొండ శివారులో కమ్మరిఖాన్‌పేట ఎక్స్‌రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసుల వివ రాల ప్రకారం శంకరయ్య ఎక్స్ రోడ్డు వద్ద గల టీ స్టాల్‌లో టీ తాగి రోడ్డు దాటుతుండగా ధర్మారం నుంచి కరీంనగర్ వైపు వస్తున్న ఎదో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది.రోడ్డుపై కిందపడి తలకు గాయం కాగా స్థానికులు 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు శంకరయ్య మృతి చెందాడని శంకరయ్య కూతురు ప్రేమలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## కోరిన కోర్కెలు తీర్చే..

# కొత్తపల్లి నూతనపురి శ్రీ వేణుగోపాల స్వామి...

- విద్యుత్ కాంతుల వెలుగుల్లో ఆలయం
- దాదాపు 500 సంవత్సరాల క్రితం ఆలయ నిర్మాణం
- 500 ఏళ్ల నుండి వెలుగుతున్న నంద దీపం
- వేణుగోపాల స్వామి రథోత్సవం చూతం రారండి.



**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత నూతనపురి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయాన్ని రంగులతో విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా ఆలయ కమిటీ తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో ఆలయం వెలిగిపోతుందిఈ నెల 13వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగన ున్నాయి. శ్రీ వేణుగోపాల స్వామి గరుడసేవ రథోత్సవం కన్నుల పండువగా జరగనుంది. స్వామివారు ఒక్కో రోజు ఒక్కో వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 2వ రోజు సంతానం కోసం గరుడముద్ద తీసుకున్న వారికి సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



### - నూతనపురి నుండి కొత్తపల్లిగా.....

పూర్వం కొత్తపల్లి గ్రామాన్ని నూతనపూరిగా పిలిచేవారట.కాల క్రమేణా కొత్తపల్లిగా మారింది.

### - స్థల పురాణం..

ప్రాచీన కాలంలో దాదాపు 500 ఏళ్ల క్రితం పత్తితో వెళ్తున్న ఎడ్ల బండ్లు కొంత సేద తీరడానికి సాయంకాలం లో ప్రస్తుతం గుడి ఉన్న ప్రదేశం లో ఆగి సేద తిరగ ప్రొద్దున లేచి వెళ్ళడానికి సమాయత్తం లో ఎడ్లు కదలేదట, స్వామి వారురాత్రి ఒకరికి కలలోకి వచి మీరు తెచ్చిన పత్తి బండ్లలో వేణు గోపాల స్వామి వారు ఉన్నారు కావున స్వామి వారిని ఇక్కడే ప్రతిష్ఠ చేయండి అని చెప్పడం తో ఇక్కడ గుడి నిర్మించినట్లు పూర్వీకులు చెబుతారు. ఆనాటి నుండి శ్రీ వేణుగోపాల స్వామి వారికి ఆగమాశాస్త్రం ప్రకారం నిత్యం పూజలు చేయడం జరుగుతుంది.

### - నిత్యం వెలిగే నంద దీపం

దాదాపు500 ఏళ్ల గుడి నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు నంద దీపం వెలుగుతూనే ఉంది.

### - రథోత్సవం...

రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాలస్వామి గరుడసేవ 12న, రథోత్సవం 13న వైభవంగా నిర్వహించనున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా శ్రీ వేణుగోపాల స్వామి విరాజల్లుతున్నాడు.


### కోరిన కోరికలు తీర్చే గోపాలుడు..



శ్రీ వేణుగోపాల స్వామి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, సంతానం కోసం వచ్చే భక్తులకు సంతానమిచ్చే దేవదేవుడిగా విరాజిల్లుతున్నాడు. రథం పైన ఉన్న దేవుడు నూతన శ్రీ వేణుగోపాల స్వామి అంటేనే రథం ముందుకు సజావుగా సాగుతుంది.

**- కోమండూరి హరిప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు**

### భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు..



శ్రీ రుక్మిణి సత్యబామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాఅన్ని ఏర్పాట్లు చేశాం. 500 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం.13న జరిగే రథోత్సవానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు.

**- శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్**

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

**- భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య మంథని**

జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ,వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు



పరిహారం సరిగ్గా అంద లేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు. నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ,అర్హతల ఆధారంగా భూసేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతి పాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ సీఐ ఆధ్వర్యంలో పోలీసు కవాతు

**సూర్య తిమ్మాపూర్**

భారత్– పాకిస్థాన్ సరిహద్దులో జరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రజలలో అభద్రతా భావం తొలగించడానికి, ప్రజలలో విశ్వాసం నింపడానికి అలుగునూరు, ఎల్ఎండి కాలని లలో తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా తీసినారు. వాహనాల తనిఖీలు నిర్వహించి, ప్రజలతో మమేకమై విపత్కర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ మ్ డి కాలనీ,చిగురుమామిడి, గన్నేరువరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# “పుష్పాలు” ఫుల్.. “పత్రాలు” నిల్.

**- మండు వేసవిలో ఆకర్శిస్తున్న “కాగితపు చెట్లు”**

**సూర్య రామడుగు**

మండే వేసవికాలంలో కరీంనగర్ గోపాలరావుపేట ప్రధాన రహదారికి ఇరుపక్కల కాగితపు పూల చెట్లు పుష్పాలు ఫుల్లుగా వికసించి రహదారి వెంట వెళ్లే ప్రయాణికులను ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి.. ఈ రకమైన చెట్లు మరో ప్రత్యేకత ఏమిటంటే పత్రాలు లేకుండా పుష్పాలు వికసించడం గమనార్హం.. రామడుగు మండలంగోపాల్రావుపేట నుండి వెధిర ఎక్స్ రోడ్డు వరకు ప్రధాన రహదారికి ఇరుపక్క ఉపాధి హామీ కూలీల ద్వారా నాటిన చెట్లు నేడు మండు వేసవికాలంలో పుష్పాలు విపరీతంగా వికసించడంతో ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్నాయి.. కొన్నిచోట్ల రెడ్ కలర్ మరికొన్నిచోట్ల యెల్లో కలర్లలో పూలు పూయడం ప్రత్యేకత సంతరించుకున్నాయి.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల:02**



జిల్లా కేంద్రంలో మున్సిపల్ పరిధిలోని వార్డులలో 40 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పరిశీలించారు శనివారం అధికారులతో కలిసి ఆయన పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించి పనులను వేగవంతం చేయాలని అన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో దాదాపు ఒక కోటి 55 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ అన్నారు. 13,14 వార్డులలో 40 లక్షలతో చేపట్టిన పనులను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. ద్యానగర్,పోచమ్మ వాడ,బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని, ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల ఆవరణలో నీటి ట్యాంక్ మంజూరు చేయటం జరిగింది అని, స్థల పరిశీలన కూడా చేయటం జరిగింది అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ, కమాల్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,నాయకులు అడువల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, %రాజు% శరన్,పట్టణ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్**



ఆపరేషన్ సింధూర్ లో పోరాడ ుతున్న మన దేశంలోని త్రివిధ దళాలలకు మద్దతుగా భగవదను గ్రహం కోసం శనివారం హుజు రాబాద్ పట్టణంలోని శ్రీ హనుమాన్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అవధానుల భాస్కర శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు, సింధూర ఆకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం యుద్ధం కాదని, ఇది ధర్మం కోసం, దేశ గౌరవం కోసం పోరాటం అని, మన ఐక్యత, మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. పాకిస్తాన్‌కు భారత దేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చేసిందని, భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని, అందుకే మన సైనికులకు శ్రీ హనుమాన్ స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి, మరింత శక్తి అనే యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకలను తుదముట్టించి, భారత దేశం విజయ పతాకనికి దూసుకెళ్లాలని భగవంతుడిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, ఈవో ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, హనుమాన్ దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

# భారత రక్షక దళాలకు మద్దతుగా జర్నలిస్టుల సంఘీభావ ర్యాలీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత వీర జవాన్లు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు చేస్తున్న వీరోచిత పోరాటానికి మద్దతుగా జగిత్యాల పాత్రికేయులు శనివారం సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాతను కీర్తిస్తూ మన రక్షక దళాల వీరత్వాన్ని పొగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా పక్కలో బల్లెం గా మారిన




పాకిస్తాన్ భారతదేశ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ఎన్నో మార్లు ప్రయత్నం చేసిందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ దేశంలో ఎంతోమంది అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకుందన్నారు. శాంతికాముకులైన భారతదేశ ప్రజలు పాకిస్థాన్ కు స్నేహ హస్తాన్ని చాచినప్పటికీ పాకిస్తాన్ తన వంకర బుద్ధిని మార్చుకోకుండా పదేపదే మన దేశం పైకి దాడులకు తెగబడడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి, మన వీర జవాన్లకు మద్దతు తెలపడం కనీస బాధ్యత గా గుర్తించి జగిత్యాల పాత్రికేయుల పక్షాన సంఘీభావ ర్యాలీని నిర్వహించడం జరిగింద న్నారు. దేశ ప్రజలందరూ కుల, మత, ప్రాంత విభేదాలు విడనాడి భారత ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి ప్రదాత జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం జోగన్ పల్లి గ్రామంలో మాజీ మంత్రి వర్యులు జువ్వాడి రత్నాకర్ రావు ఐదవవర్ధంతి సంద ర్భంగా ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన సేవలను కొనియాడారు కోరుట్ల నియోజక వర్గం పేరును ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో నిలిపిన వ్యక్తి జువ్వాడి రత్నాకర్ రావునీ,ఇప్పటికీ కోరుట్ల నియోజక వర్గం లో ఎటు చూసినా మాజీ మంత్రి వర్యులు జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్దే ఆయన చేసిన సేవలకు నిదర్శనం అని కొనియాడారు.

## నియోజకవర్గ అభివృద్ధికి రత్నాకర్ రావు కృషి మరవలేనిది

**- జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి**



దివంగత నేత మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల నియోజ కవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని. ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనులముందు కనబడు తుందని. కోరుట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎరిగి వాటిని నెరవేర్చిన గొప్ప నేత రత్నాకర్ రావు అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రావు అన్నారు. శనివారం దివంగత నేత రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ యార్డు కార్మికులకు మజ్జిగ, పండ్ల రసాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి విజయ్ ఆజాద్, జువ్వాడి చంద్రశేఖర రావు, పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు, యూమ రాజయ్య, తుమ్మనపల్లి రాంప్రసాద్, పూదరి నర్సాగౌడ్, మత్తి సహదేవ్, పిప్పిర రాజేష్, మోకిం, షకీల్, లింగారెడ్డి, బుర్ర మహేందర్, అన్నమయ్య నరేష్, జాకీర్, రమేష్, బత్తుల భరత్, పూదారి రాము గౌడ్, పుల్ల రాజా గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కలవచర్లలో గీత సంపూర్ణ హవన యజ్ఞం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గత 20 ఏళ్లుగా ప్రతి వైశాఖ పౌర్ణమి రోజున రోటి గూడెం శ్రీహరి మౌన స్వామి వారి ఆధ్వర్యంలో గణము క్కుల రాజమౌళి చారి నేతృత్వంలో, పుర ప్రముఖులు, గ్రామ భక్తుల సహకారంతో 2005వ సంవత్సరం మే 25 నుంచి మొదలు నిరంతరాయంగా లోకకళ్యాణార్థమై గీత హవన యజ్ఞం నిర్వహిస్తున్నారు. మొదట గ్రామ ఇలవేల్పు వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో మూడు పర్యాయాలు నిర్వహించి, ప్రస్తుతం మెయిన్ రోడ్ లోని తన వెల్డింగ్ షాప్ ఆవరణలో గ్రామంలోని జంటలను భాగస్వామ్యం చేసి, శ్రీహరి మౌనస్వామి వారి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనాలను బోధిస్తూ, తీర్థప్రసాదాలతో పాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏడు రెండు రోజుల పాటు నిర్వహి ంచే ఈ కార్యక్రమంలో ఈ యేడు ఆదివారం మొదటిరోజు స్త్రీమూర్తులచే కుంకుమ పూజ, భక్తులచే గురు పూజ, సోమవారం పౌర్ణమి రోజు ధ్వజా రోహణం, తులసి పూజ, గోపూజ, గీత హవన యజ్ఞం, భగవద్గీత ప్రవచనాల పఠనం, శ్రీహరి మౌనస్వామి ఆశీర్వాదాలు, తీర్థ, ప్రసాదాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. కాగా గత 20 సంవత్సరాల నుంచి లోక కళ్యాణార్థం, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసమే, రోటి గూడెం వాస్తవ్యులు శ్రీహరి మౌనస్వామి గారి బృందాన్ని ఆహ్వానించి, ఆతిథ్యమిచ్చి తన మిత్ర బృందం, గీతా భక్తులు, హనుమాన్ దీక్ష పరుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న గణముక్కుల రాజమౌళి చారిని గ్రామస్తులు, భక్తజనం అభినందిస్తూ, భగవద్గీత భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## డాక్టరేట్ గ్రహీతకు ఘన సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సామాజిక సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డును టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ డాక్టర్ కాయితి శంకర్ కు ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయ గా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ డా:కాయితి శంకర్ ను మాల సంఘ భవనంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా సన్మాన గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారని తెలిపారు. తాను నిరం తరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరటాలు చేశానని తెలిపారు. కాని నేటికీ సమాజంలోని పేద ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.సమాజంలో అసమానతలు కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో ప్రజలు అందరూ సమానమే అని తెలి పారు.తనను గౌరవించి సత్కరించిన వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏదైనా సమస్యలు వచ్చినపుడు వారి వెంట ఎళ్ళవేలలా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ డి జిల్లా కార్యదర్శి మెట్టు దాస్,పొట్ట రాజలింగం, మాల సంఘం అధ్యక్షు లు కండ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు దమ్ము నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లె రవి , సభ్యులు ముద్దమల్ల లక్ష్మి రాజం, కండ్ల చంద్రయ్య, దమ్ము ముత్తయ్య, నర్సయ్య, కండ్ల గణేష్ ,కొడిపెల్లి విష్ణు వర్ధన్, కండ్ల కళ్యాణ్ ,పసుల చందు ,కొడిపెల్లి స్వప్న ,అంజవ్వ ,అమ్మవ్వ, లచ్చవ్వ, మల్లవ్వ ,రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ పై చట్ట వ్యతిరేక పోస్టులు పెట్టవద్దు

**- ఎస్సై రాజు**

**సూర్య రామడుగు**



ఆపరేషన్ సింధూరపై సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేక చర్యలకు సంబంధించిన పోస్టులు పెట్టవద్దని ఎస్సై రాజు సూచించారు. శని వారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ పై అన్ని మతాల సంఘాల నాయకులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు ట్రైనీ ఎస్ఐ సతీష్ లు మాట్లాడుతూ ఎటువంటి మతాలకు సంబంధించిన విషయాలపై వాట్సాప్ గ్రూపులలో చట్ట వ్యతిరేకంగా షేర్ చేయకూడదని సూచించారు. ఒకవేళ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం చేసిన బీజేపీ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు ,లైబ్రరీ సెక్రెటరీ తుమ్మ ప్రభాకర్ ని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ సన్మానించారు.

## నిజాయితీగా వార్త కథనాలు రాస్తేనే చిన్న పత్రికలకు మనుగడ సాధ్యం

**- ఎడిటర్ జేరిపోతుల సంపత్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నిజాయితీగా వార్త కథనాలు రాస్తేనే చిన్న పత్రికలకు మనుగడ సాధ్యం అని తెలంగాణ వాణి దినపత్రిక ఎడిటర్ జేరిపో తుల సంపత్ అన్నారు. తెలంగాణ వాణి దినపత్రిక జగిత్యాల జిల్లా పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జగిత్యాల పట్టణంలోని ఎల్ జి గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న పత్రికల మనగడ ప్రశ్నార్థకమవుతున్న తరుణంలో తాను నమ్మిన సిద్ధాంతాలతో పత్రికను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన పలువురు సీనియర్ పాత్రికేయులు హాజరై సంపత్ కు జ్ఞాపికను అందించి శాలువతో సన్మానించారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ తెలంగాణ వాణి దినపత్రిక యాజ మాన్యం నిబద్ధతతో ఉంటూ నిజాయితీగా, నిర్భయంగా వార్త కథనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ వాణి దినపత్రిక ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పాత్రికేయులకు సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణి దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మోహన్ రావు కదలి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి. సంజీవరాజు,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్ జయపాల్, కోశాధికారి యం.శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఆముద లింగారెడ్డి, తెలంగాణ వాణి దినపత్రిక పాత్రికేయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

ప్రజా సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలువర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి భక్త హనుమాన్ ఆలయంలో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రదాడికి పాల్పడ్డ దాయాది దేశం పాకిస్థాన్ కు బుద్ధి చెప్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ చర్య విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భారత జవాన్లకు భారత పౌరులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా విజయం సాధించాలని ప్రార్థించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, నాయకులు బత్తిని ప్రశాంత్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, చల్ల అనూప్, అర్గవెల్లి శ్రీనివాస్, తాడూరి రమణాచారి, గోపన్న, రాకేష్, చందు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత్ పంతం

**-ప్రధాని మోదీ నాయకత్వంలో కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రముకలు జరిపిన దాడిలో 26 హిందూ పురుషులు ప్రాణాలు కోల్పోయారని , భార్యల కళ్ళముందే అతి కిరాతకంగా భర్తలను చంపి ఉగ్రవాదులు ఆడబిడ్డల నుదుటిన సింధూరాన్ని దూరం చేసి, మోడీకి చెప్పుకపోమన్న ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారతదేశం పంతంతో ఉందని, చెదిరిన సింధూరం సాక్షిగా "ఆపరేషన్ సింధూర్ " తో ఉగ్రముకులకు, దాయాది దేశానికి భారత్ దీటుగా బదులిచ్చిన నేపథ్యంలో దేశంలో అందరి నోట "సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ" అనే మాట వినిపిస్తుందని , ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు, ప్రపంచ దేశాలకు దేశశక్తిని చాటి చెప్పిన భారత త్రివిధ దళాల కు హ్యాట్సాఫ్ చెబుతూ ప్రతి భారతీయుడు గర్వంతో, ఆనందంతో ఉన్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రముకలు అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పులతో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకొని హత్య చేయడం వల్ల అనేకమంది స్త్రీలు వితంతువులుగా మిగిలిపోయి, సింధూరం ను కోల్పోయారన్నారు. బాధిత మహిళలకు సాంఘిక న్యాయం చేసేలా, పసుపు కుంకుమలు కోల్పోయిన తల్లులకి న్యాయం చేయడానికి దేశ త్రివిధ దళాలు చేపట్టిన " ఆపరేషన్ సింధూర్" బాధ్యతలను ఆడబిడ్డ లకే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఆర్మీ, నేవీ లకు చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ ల నాయకత్వంలో "ఆపరేషన్ సింధూర్"మొదలైందని, పాకిస్తాన్లోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేపట్టి, వందమంది ఉగ్రవాదులను హతమార్చారని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన దాయాది దేశ ఉగ్రముఖలకు, అదే ఆడబిడ్డలతో తగిన గుణపాఠం, బుద్ధి చెప్పారని, ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించి భరతమాత నుదుటిన వీర విజయ తిలకం దిద్దిన వీర వనితలు , కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లకు యావత్ దేశం వందనాలు తెలియజేస్తుందని చెప్పారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా వ్యవహరించే వారిపై మోడీ ప్రభుత్వం కఠిన వైఖరితో ఉందని తెలిపారు. ఉగ్రవాదుల పీచమని చేలా ప్రధాని మోదీ కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ పాలన విజయవంతంగా



కొనసాగుతుందని , ఏ విషయంలోనూ ప్రపంచం ముందు తలవంచే పరిస్థితుల్లో నేడు భారతదేశం లేదన్నారు. పహల్గం లో ఉగ్రవాదులు చేసిన దాడి, అన్యాయాన్ని నిలదీసిన ఒక బాధిత మహిళతో ఆ ఉగ్రవాదులు చెప్పిన ఒక్క మాట (మోడీకి చెప్పుక పో) నేడు పాకిస్తాన్ కు ముచ్చెమటలు తెప్పిస్తుందని, యుద్ధ భయం ఏమిటో రుచి చూపించి, . ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో దాయాది దేశానికి మరొకసారి తెలిసి వచ్చేలా చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదుల దాడులు జరిపి , మారణ హోమం సృష్టించి వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలను గాలిలో కలిపేసిన ఉగ్రవాదులను మట్టి కరిపించే ప్రయత్నం కాంగ్రెస్ ఏనాడు చేయలేదని విమర్శించారు. ఉగ్రవాదులను తుదముట్టించే శక్తి సామర్థ్యాలు, ధైర్య సాహసాలు ఇండియన్ ఆర్మీకి ఉన్నా కాంగ్రెస్ హయాంలో ఆర్మీ కి పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతల విషయంలో కఠిన వైఖరితో ఉందని, దేశ భద్రత విషయంలో భారత త్రివిధదళాలకుపూర్తిస్వేచ్ఛనిచ్చిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లతో ఇండియన్ ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి చూపెట్టిందన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు శనివారం నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓఆర్ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య గంభీరావుపేట**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మే 20న జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్షుడు అంజాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షురాలు సకులవ్వ సలహాదారుడు బరిగెల బిక్షపతి నాయకులు రవి ఎల్లయ్య లక్ష్మి ఎల్లయ్య బాబాయ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు

**- రత్నాకర్ రావు ఆశయాలను కొనసాగిస్తాం**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు**

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ సందర్భంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వడి శేఖర్ రావులు రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్ రావు అని కొనియాడారు. స్వర్గీయ రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తామన్నారు .రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం తాము నిరంతరం పాటుపడు తున్నామని నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంట ామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలోకొమిరెడ్డి విజయ్ ఆజాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు , జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఒక వ్యక్తి వద్ద గంజాయి పట్టు కున్నట్లు రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు. ఒక వ్యక్తి గంజాయి తీసుకొస్తున్నాడు అనే సమాచారం మేరకు రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి కలవచర్ల కమాన్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్నటువంటి పులి రాకేష్ అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకుని అతని దగ్గర 90 గ్రాముల గంజాయి లభించడంతో స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## రామడుగులో టిడిపి పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ

**సూర్య రామడుగు**



చొప్పదండినియోజకవర్గం రామ డుగు మండల మండల కేంద్రంలో శనివారంతెలుగుదేశం పార్టీ 2024 -2026 గాను సభ్యత్వ నమోదు చేపట్టారు.డిజిటల్ కార్డ్స్ లను అడక్ కమిటీ మెంబర్స్ గంగాధర మండలం టిడిపి అధ్యక్షులు మల్కా పురం రాజేశం గౌడ్ కొడిమ్యాల మండల అధ్యక్షులుగుర్రం నరసయ్య గౌడ్ వైద భూపతిల ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పూరెళ్ల మనోజ్ కుమార్ గౌడ్ జిల్లా నాయకులు జవాజి కాంతయ్య గంటె మునీందర్ ఉప్పు నారాయణ అనుభవం శ్రీనుమాదం చిరంజీవి అనుపురం శ్రీనివాస్ రామోజీ కిషన్ గంటె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యాయవాది కట్ట రమేష్ జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది బీసీ సంఘాల జాతీయ నాయకులు కట్ట రమేష్ జన్మదిన వేడుకలు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మట్లాడుతూ బీసీ సంఘాల అభ్యున్నతి కి బీసీ సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అనేక తోడ్పాటు ను అందిస్తున్నారు అని భవిష్యత్ లో ఎన్నో లక్ష్యాలు వారు సాధించాలని ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో వంశీ ,గణేష్,సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి

**సూర్య కోనరావుపేట**



భారత- పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళీ నాయక్ కు కోనరావుపేట మండలం నిమ్మపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాలవేసి జోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేశారు. దేశ రక్షణ కోసం జరిగిన యుద్ధంలో వీర మరణం చెందడం గర్వించదగిన విషయం అని అమరుడు మురళినాయక్ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ అజీమ్ పాషా,భాశెట్టి నాగరాజు,వాల్య నాయక్,నాయకులు గూడూరి నరహరి, దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, మల్యాల మనోజ్ కుమార్, అవదూత శ్రీధర్,రాజు నాయక్,మధుకర్,ఎలగందుల లవణ్ కుమార్,దప్పుల సంతోష్,ఇస్లావత్ రాజు, మోహన్,భూపతి,పంతులు, ఎల్లయ్య,రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలు

**సూర్య, ఇల్లందకుంట**

రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న రూ. 50,000 నాన్ బ్యాంక్ లింకేజ్ దరఖాస్తు దారులకు ఈనెల 13 మంగళవారం నాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి ఇంటర్వ్యూలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో పుల్లయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువత ఒక సెట్ జిరాక్స్ కాపీ తీసుకుని తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నిర్ణీత సమయంలో రాగలరని కోరుచున్నారు.

## యువతీ వివాహానికి "బిటిఆర్" చేయూత.

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో బీజుగు లక్ష్మణ్ విజయ కూతురు శ్రద్ధా-తిరుపతి రావు ల వివాహానికి బెంద్రం తిరుపతి రెడ్డి రూ.10000 వేల టేక్ మంచాలను అందజేశారు.ఈ సందర్బంగా బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహలకి చేయూత అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు కర్ల అరుణ్, గజ్జల.శ్రీనివాస్, కర్ల తిరుపతి,మందలనరేందర్,జంగిటిబాబు, కుక్కలశ్రావణ్,లక్కపాక శ్రీకాంత్, కర్లవెంకటేష్ ,అజయ్,బొంగొని.శ్రీనివాస్,రమేష్, పద్మ, తదితరులు కలిసి నూతన వధువును ఆశీర్వదించారు.

### వేములవాడ రాజన్న ఆలయానికి

# బైక్ ర్యాలీగా బయలుదేరిన చందుర్తి బిజెపి శ్రేణులు

**సూర్య చందుర్తి**



భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత త్రివిధ దళాలు పాక్ ఉగ్రవాదులపై చేస్తున్న ఆపరేషన్ సింధూర్ 1, ఆపరేషన్ సింధూర్ 2 విజయవంతమై పాకిస్థాన్‌పై భారత్ సమరం బలవంతంగా సాగి ఉగ్రవాదులను మట్టుపెట్టే బలం త్రివిధ దళాలకు అలాగే నరేంద్ర మోడీకి కలిగేలా శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి కృపా కటాక్షములు ఉండేలా స్వామి వారిని వేడుకోవడానికి చందుర్తి మండల కేంద్రం నుండి మండల బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సైన్యం చురుకుగా పని చేస్తుందని ఉగ్రవాదులను మట్టుపెట్టే కార్యక్రమంలో భారత సైన్యం సేవలు మనం మరువలేనివని ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో ఉగ్రవాదుల స్థావరాలపై భారత త్రివిధ దళాలు పంజా విప్పాయని పాకులో ఉగ్రవాదులు లేకుండా చేయడానికి భారత సైన్యానికి మరింత బలం చేకూర్చాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి నీ వేడుకుంటున్నట్లు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడానికి బైక్ ర్యాలీగా బయలుదేరామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి, కౌన్సిల్ సభ్యులు, నాయకులు, పేరుక గంగరాజు, షిరిడి మల్లేశం, చిలుముల హన్మయ్య చారి, మట్కాం మల్లేశం, పతిపాక శ్రీనివాస్,లోకోజ్ సతీష్, దివ్యసాగర్, చింతకుంట గంగాధర్, మోత్కుపల్లి మహేందర్,మర్రి రాజు,మెంగని శ్రీనివాస్, తిప్పని భూమేశం, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

---

# ప్రజలను వంచించడంలో పోటీపడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### - సిపిఐ జిల్లా నాయకులు మంద సుదర్శన్

**సూర్య, ఇల్లంతకుంట**

ప్రజలను వంచించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని సిపిఐ జిల్లా నాయకులు మంద సుదర్శన్ ఆరోపించారు. శనివారం మండలంలోని రేపాక,ఆరెపల్లె గ్రామాల్లో సిపిఐ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నమ్మించి మోసగించడంలో పోటీపడుతున్నాయే తప్పమరోటి లేదన్నారు.ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా అక్కడ ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా దాట వేస్తున్నారని వెంటనే అమలు చేయాలని కోరారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీలకు దేశసంపదను అప్పనంగా దోచిపెడూతూ ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం అడవులను కాలిచేపిస్తూ మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను హననం చేస్తున్నారని,దారుణ మరణ కాండను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.దేశ రక్షణ కోసం బార్డర్‌లో ఉండాల్సిన సైన్యాలను బస్తర్ లో దింపి, ఓటేసిన ఆదివాసీ గిరిజన బిడ్డలపై తుపాకీ గుళ్ల వర్షం కురిపించడం అమానుషమన్నారు.మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,మాదవ రెడ్డి, రాజు,లక్షన్, రవి,ఎల్లయ్య లక్ష్మారెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

---

# అనుమానితులు గనులపై కనిపిస్తే సమాచారం అందించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనుమానితులు గనులపై కనిపిస్తే సమాచారం అందించాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఆర్జీ-2 ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ముఖ్య అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దేశంలో కొనసాగుతున్న రాజకీయ పరిస్థితి మరియు పౌర రక్షణ డ్రిల్-తెలంగాణ ప్రభుత్వం, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలని, సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెలవులలో ఉన్న అధికారులు రద్దు చేసుకొని విధులకు హాజరు కావాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు తెలిపారు. పోలీసుల సూచన మేరకు గనులపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వారు వివరించారు. ఉద్యోగులు డ్యూటీకి వచ్చే సమయంలో తప్పనిసరిగా ఐడి కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. అనుమానితులు గనులు డిపార్ట్మెంట్ల పరిసరాలలో సంచరిస్తే వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి తెలియజేయాలన్నారు గుర్తు తెలియని వారు ఎవరైనా పార్సిల్స్ ఇస్తే తీసుకోవద్దు అన్నారు, కేంద్ర ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు ఈ విషయాలను గనులపై ఉద్యోగులకు తెలియజేయాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ డిజిఎం ధనుంజయ, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, క్వాలిటీ డిప్యూటీ మేనేజర్ సుభాష్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ ఎస్ఇ పండరీనాథ్, ఎస్ఇ హరి ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని, తదితరులు పాల్గొన్నారు.

---

## బిజెపి మండల పీఠం ఎవరికి దక్కేనో....?

**- పెండింగులో మండల అధ్యక్షుడి నియామకం**
**- బీసీలకు ఇవ్వాలని పలువురు నేతల పట్టు**

**సూర్య, గంభీరావుపేట**

బిజెపి మండల అధ్యక్ష పీఠం ఎవరనే విషయం రోజు రోజుకు నాయకులకు కార్యకర్తలకు ఉత్కంఠ కొనసాగుతోంది. జిల్లాలో పలు మండలాలకు బిజెపి అధ్యక్షులను ఇటీవల ప్రకటించారు. కానీ గంభీరావుపేట మండల అధ్యక్షుడి నియామకంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పార్టీ పెండింగ్ లో పెట్టింది. ప్రస్తుతం ముగ్గురు అభ్యర్థులు రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా వెల్లడవుతోంది. ముందు నుండి పార్టీ బలోపేతానికి పనిచేసిన వారికి పదవులు వస్తాయా? పైరవీలు చేసిన వారికి పదవులు ఇస్తారా? అనే విషయం తెలియాల్సి ఉంది. ఎవరి ప్రయత్నాలు వారు చేసిన మండల బిజెపి అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలని పలువురు నాయకులు పట్టు బట్టరని విశ్వసనీయ సమాచారం.ఒకటి రెండు రోజుల్లో ఉత్కంఠకు తెరపడనుంది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని జిల్లా రవాణా శాఖ అధికారి బద్రునాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బద్రునా యక్ శనివారం ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## సోషల్ మీడియాలో రెచ్చకొట్టే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిపై కేసు

**- ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**

సోషల్ మీడియాలో రెచ్చగొట్టేవిధంగా పోస్టులు చేసిన మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శనివారం ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.స్వామి గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా, శాంతి భద్రతల సమస్య సృష్టించే విధంగా చేసిన వ్యక్తిపై మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,స్వామి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనపర్చుకొన్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు చేసిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ వేణు జన్మదిన వేడుకలు

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండల సీనియర్ రిపోర్టర్ నల్లగొండ వేణు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .

## పెద్దపల్లిలో భారీ వర్షం...

**- గాలివాన బీభత్సం**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో పలు ప్రాంతాలలో శనివారం సాయంత్రం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది.మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి ఒకసారిగా వాతావరణం మారిపోయింది.ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కురిసింది. ఐకెపి సెంటర్లలో, కల్లాల్లో ధాన్యపు రాశులు, బస్తాల రూపంలో ఉండిపోవడంతో కురిసిన భారీ వర్షానికి ధాన్యపు నిలువలు తడిసిపోయాయి. రాశుల మధ్య వర్షపు నీరు వచ్చి చేరడంతో రైతులు ఆ నీటిని తొలగిస్తూ కనిపించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగి ఉంటే నష్టపోయే వాళ్ళం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ ఈదురుగలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తడిసిన ధాన్యాన్ని రైతులు మరోసారి ఆరబెడుతుండగా మారుతున్న వాతావరణం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.

## యువత చేతిలో దేశ భవిష్యత్తు

**- ఇల్లంతకుంట ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**

దేశ భవిష్యత్తు యువత చేతిలో వుంటుందని,విద్యార్థి దశ నుండే సరైన మార్గం ఎంచుకోవాలని,గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రామోజీపేట గ్రామంలో రాత్రి కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎండాకాలంలో రాత్రి సమయమున ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, దానిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో 100 డయాల్ ఉపయోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో వుంటారని తెలిపారు.మహిళలు,పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్స్, గ్రామస్థులు వున్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు

**సూర్య గంగాధర**

ఇండియా పాకిస్థాన్ యుద్ధంలో(ఆపరేషన్ సింధూర్) అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ కు గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధురనగర్ ఎక్స్ రోడ్డు వద్ద క్యాండిల్ ర్యాలీ తో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో ఠాగూర్, విజయ్, వివేక్, శశి కిరణ్, ఉపేందర్, శ్రీకాంత్, శ్రీకాంత్, మధుకర్, అల్సి, శ్రీనివాస్,లవకుమార్, రాకేష్,జూనియర్ గంగాధర క్రికెట్ టీమ్ మరియు 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు

**సూర్య కరీంనగర్**

ప్రజల భద్రత కోసం ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరుగకుండా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బందితో కలిసి తీగలగుట్టపల్లి, శివారు ప్రాంతములో ఫుట్ పెట్రోలింగ్ చేయుచు, వాహనాల తనిఖీలు కూడా చేయడం జరిగినది. ప్రజలకు ప్రస్తుత పరిస్థితులపై అవగాహనా కల్పిస్తూ, భద్రతపై భరోసా కల్పిచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వీర్నపల్లి, ఉమ్మడి మద్ది మల్ల, బాబాయి చెరువు తండ గ్రామాల్లో, అడవి పదిర సబ్ స్టేషన్ 11 కెవి పరిధిలోని అది పదిర, రంగంపేట గ్రామాల్లో రేపు కరెంట్ ఉండదని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన విప్

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ అవరణలో అకాల వర్షానికి తడిసిన వారిదాన్యాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం నాడు మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తడిసిన వారి ధాన్యన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఆవేదన చెందాల్సిన అవసరం లేదని అయన అన్నారు. అయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రుపుల నాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, నాయకులు దేవి జనార్ధన్, కాడే సూర్య నారాయణ, కొత్త నర్సింహం, పాలకుర్తి రాజేశం, ఒరెం చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.